# ఉప్పు మరియు వెలుగు

## Salt and Light

**పాఠ్యోద్దేశం:** యేసుక్రీస్తు బోధించిన ఉద్రేక వైఖరులతో వ్యక్తిత్వాలను వృద్ధి చేసుకున్న క్రైస్తవులు వారికి తెలిసిన ప్రజల కోసం ఉప్పు మరియు వెలుగైయున్నారని తెలియజేయటం.

**లేఖనం :** మత్తయి 5:13-16.

## ఉపోద్ఘాతం

గురిని చేరటానికి ఈ పాఠంలో అన్వయించబడిన ఆలోచనా ప్రక్రియలు క్రింది విధంగా ఉన్నాయి:

1. ఉప్పు మరియు వెలుగు అనేవి ఇతర ప్రజలకు ప్రేమతో క్రైస్తవులు సహాయంగా (సేవగా) అందించేవైయున్నాయి (రోమా 12:1).
2. దీవించబడిన క్రైస్తవులు లేదా సంతోషకరమైన క్రైస్తవులు ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండటానికి సామర్థ్యాలను కలిగియున్నారు.
3. సంతోషం అనేది క్రైస్తవ జీవితాన్ని అనుసరించేదైయున్నది. యేసుక్రీస్తు బోధించిన జీవమునిచ్చు ఆత్మ నియమాలలో ఉన్న విశ్వాసం ఆధారంగా వచ్చిన సంపూర్ణ వ్యక్తిత్వం యొక్క గుణగణాలను మరియు ఉద్రేక వైఖరులను రూపొందించు కోవడం చేత సంతోషం భద్రపరచబడుతుంది.
4. ఒక వ్యక్తి యొక్క ఉద్రేక వైఖరులు వారి పుట్టుకతో వచ్చిన పరికరం కొరకు తృప్తిని పొందటానికి నేర్చుకునే ప్రక్రియలో అభివృద్ధి పొందుతాయి.

   ఎ. మన పుట్టుకతో వచ్చిన పరికరం అంటే అది ప్రతి మానవునిలోను దేవుడు సృజించినదై వుంది. ఇది స్వాభావికమైనదిగాను వారసత్వమైనదిగాను గుర్తింప బడింది. సంతృప్తిని లేదా సంతృప్తి కలుగుతుందనే నిరీక్షణను వెదకటానికి మనల్ని పురికొల్పే అవసరతలను, అక్కరలను మనం కలిగి యున్నాం. మనకు భౌతిక అవసరతలు ఉన్నాయి మరియు ఆత్మీయ అవసరతలు ఉన్నాయి (మత్తయి 6:25). అదే సమయంలో ప్రజలు వివిధ స్థాయిల్లో తెలివితేటలను, కొన్ని ప్రత్యేక సామర్థ్యాలను మరియు భౌతిక లక్షణాలను కలిగియున్నారు. ఈ సామర్థ్యాలను సాధకం చేయటానికి మనం ఒక స్వాభావికమైన వాంఛను కలిగియున్నాం.

   బి. ప్రతి వ్యక్తి తన పుట్టుకతోపాటు వచ్చిన పరికరం సంతృప్తి కోసం స్థితి గతులను ఎదుర్కొంటాడు. ఇదే మన ప్రేరణ/ప్రతిస్పందన పనిచేసే స్థలమని పిలువబడుతుంది. ఇక్కడే ఉద్రేక వైఖరులు అంతర్గతంగా పెట్టబడ్డాయి.

## పాఠం

**ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండడమంటే ఏమిటి?** యేసు ఉప్పును మరియు వెలుగును రూపకాలంకారాలుగా ఉపయోగించాడు. దీని అర్థమేమిటంటే ఈ పదాలు ఇతరుల స్థానంలో వాడబడ్డాయి. అయితే పోలిక ఉంది. ఉప్పు మరియు వెలుగు అనేవి వాటి పనితనంలోను వాటి విలువలోను వ్యత్యాసం కలిగి వున్నాయి. మన వాక్య భాగంలో ఉన్న రూపకాలంకార విలువను అర్థం చేసుకోవడానికి ఒక్కొక్క పదాన్ని మనం అర్థం చేసుకోవాలి.

ఉప్పు శుద్ధిచేసే విలువను కలిగియుంది. అలాగే దీనికి భద్రపరిచే గుణం కూడా ఉంది; అంటే, అది ఉద్దేశించబడిన దానికి అది పనిచేస్తుంది. ఆహారాన్ని నిల్వచేసే ప్రయోజనమైన విలువను ఉప్పు కలిగియుంది. దేవుని నిబంధనలో ఒక చిహ్నంగా ఉప్పు వాడబడింది (లేవీ. 2:13). యాజకుని చేత చేయబడాల్సిన ఇశ్రాయేలీయుల జంతు అర్పణల యొక్క భాగానికి సంబంధించి "ఉప్పు నిబంధన"ను గూర్చి మోషే మాట్లాడాడు (సంఖ్యా. 18:19). రాజైన దావీదుతోను మరియు అతని సంతానంతోను ఉన్న దేవుని నిబంధన యొక్క భద్రపరచే స్వభావం ఉప్పు నిబంధన అని పిలువబడింది (2 దిన. 13:5). అలాగే ఉప్పు నాశనానికి రూపకాలంకారంగా కూడా వాడబడింది (ద్వితీ. 29:23). ఉప్పు ఉపయోగకరమైనదే; అయినా, ఎక్కువైతే నాశనం చేసేదైయున్నది (న్యాయాధి. 9:45).

అపొస్తలుడైన పౌలు చెప్పాడు, "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తర మియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితంగాను ఉండనియ్యుడి" కొలొస్స. 4:6. "వినువారికి మేలు కలిగేలా అవసరాన్ని బట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి" ఎఫెసీ. 4:29లో ఇలా అతడు వ్రాసినప్పుడు కూడా అతడు అదే విధమైన వర్తమానంతో ఎఫెసీ సంఘాన్ని ప్రోత్సహిస్తున్నాడు.

ప్రతి దానికిని సమయం ఉంది మరియు స్థలం ఉంది. కొన్ని సార్లు మనమేమి మాట్లాడాలో తెలియదు, గనుక వినడం మంచిది. అయినా, మనం మాట్లాడాలని నిర్ణయించుకున్నప్పుడు, మన మాటలు క్షమించేవి (కృపాసహితం) గాను మరియు క్షేమాభివృద్ధి కలిగించేవి (ఉప్పు మరియు వెలుగు) గాను ఉండాలి. ఇది క్రీస్తు శరీరంలో "ప్రోత్సహించువాడు" చేసే పని (రోమా 12:7). ఇది మన ప్రోత్సాహంతో యదార్థమైనవారంగా ఉండేలా సహాయపడుతుంది (2 తిమోతి 4:3).

ఉప్పు ఎక్కువైతే అది నాశనం చేస్తుంది. ప్రజలు ఆహారంలో రుచి కోసం ఉప్పును తగినంత మాత్రమే వాడతారు. ఒక వ్యక్తిని ప్రోత్సాహపరచాలనే ఉద్దేశంతో అతని జీవితానికి రుచిని జోడించే విషయంలో ప్రోత్సహించే వ్యక్తి జాగ్రత్తగా ఉండాలి. "వారిది ఎక్కువ భాగం, నాది తక్కువ భాగం" (a lot of them and a little of me) అనే సూత్రాన్ని వారు తప్పక వాడాలి. "నాది తక్కువ" అనే ఈ భావన కూడా "నాలో ఉన్న క్రీస్తు" గా ఉండాలి, కొలొస్స. 1:27.

ఉప్పుగా ఉండగలిగే సామర్థ్యాన్ని పోగొట్టుకున్న క్రైస్తవుడు సంఘంలో ఇతరులను ప్రోత్సహించటానికి ఉండే సామర్థ్యాన్ని కూడా పోగొట్టుకున్నాడు. మన జీవితాలలో మనం ఉప్పును కలిగియుండకపోతే లోపం ఏమిటో మనం గుర్తించాలి (మార్కు 9:50). యేసు బోధించిన ధన్యతలను బట్టి మన స్వంత వైఖరులను పరీక్షించుకొని కొలుచుకోగలము. మనం ప్రోత్సాహపరచాలని చూస్తున్న ప్రజలు "ఉప్పు వంటి ప్రోత్సాహము"ను కోరుకోనట్లయితే, మన పాదాల ధూళిని దులిపివేసి ప్రోత్సాహపరిచే మన పనిని జరిగించగల ఒక స్థలాన్ని కనుగొనాలి.

మనం ఇతరులను పరీక్షించక మునుపు మనల్ని మనం పరీక్షించుకోవాలి అది మనకు ఉప్పు వంటి స్వభావాన్ని ఇస్తుందని యేసు మనకి చెప్పాడు (మత్తయి 7:3-5). యేసు బోధలయందు ఉన్న దేవుని కృప మరియు మన విశ్వాసాన్ని బట్టి మనం స్వస్థతను మరియు ఉప్పు యొక్క భద్రపరిచే విలువను మన జీవితంలో కలిగి యుండగలం. ముందుగా మనం ప్రోత్సహించబడగలిగితే అప్పుడు మనం ఇతరులకు ఉప్పువలె వాడబడతాం. హెబ్రీ క్రైస్తవులలో కొంత మంది చాలా వరకు ఉప్పు నుండి బయటకు వెళ్ళిపోయారు. వారి నిశ్చయతను పోగొట్టుకోవడాన్ని గూర్చిన ప్రమాదంలో వారు ఉన్నారు; ప్రతిఫలంగా వారి రక్షణను కూడా పోగొట్టుకునే స్థితిలో వారు ఉన్నారు (హెబ్రీ. 12:32-39). యేసు ఉప్పును ఒక రూపకాలంకారంగా వాడిన లేఖనం క్రింద ఉంది. నిత్య నరకాగ్ని కోసం ఉప్పు యొక్క భద్రపరిచే స్వభావాన్ని ఆయన గుర్తు చేస్తున్నాడు:

*నీ కన్ను నిన్ను అభ్యంతరపరచిన యెడల దానిని తీసి పారవేయుము; రెండు కన్నులు కలిగి నరకములో పడవేయబడుట కంటె ఒంటి కన్ను కలవాడవై దేవుని రాజ్యములో ప్రవేశించుట మేలు. నరకమున వారి పురుగు చావదు; అగ్ని ఆరదు. ప్రతివానికిఉప్పుసారము అగ్నివలన కలుగును. మార్కు 9:47-49.*

తర్వాత యేసు అడిగాడు, "ఉప్పు మంచిదేగాని ఉప్పు నిస్సారమైన యెడల దేనివలన మీరు దానికి సారము కలుగజేతురు?" అయితే తిరిగి సారము చేకూర్చటం క్రైస్తవులకు సాధ్యమేనని ఆయన చెప్పాడు, "మీలో మీరు ఉప్పుసారము గలవారై యుండి యొకరితో ఒకరు సమాధానముగా ఉండుడని చెప్పెను." మార్కు 9:50. ఇతర ప్రజలను ప్రోత్సహించి లోకంలో ఉన్నవారిని సమాధానపరిచే ఒక క్రైస్తవుని గుణాన్ని సూచించటానికి యేసు ఉప్పును ఒక రూపకాలంకారంగా ఉపయోగించాడు.

వెలుగును రూపకాలంకారంగా యేసు ఎలా వాడెను? క్రైస్తవ ప్రవర్తనకు సంబంధించి దీని యొక్క పోలిక ఏమిటి? వెలుగు మనల్ని చూసేలా ఎలా చేస్తుందో సాంకేతికంగా ఆలోచిద్దాం; వెలుగు తరంగాలను పంపే ఒక బల్బు వెలిగేలా విద్యుత్ శక్తి ఉత్పత్తి చేయబడే మూలకం ఒకటి ఉండాలి. ఈ వెలుగు తరంగాలు ఒక వస్తువును, అంటే కుర్చీ వంటి ఒక వస్తువును తాకినప్పుడు ఆ వెలుగు తరంగాల పద్ధతి మార్చబడుతుంది. ఎవరైనా ఈ సందర్భాన్ని చూస్తే ఈ తరంగాలు గ్రహించబడి అవి మెదడులోనికి వెళతాయి. ఈ చూసే వ్యక్తి యొక్క జ్ఞాపకంలో గనుక ఒక కుర్చీ చిత్రం ఉంటే, "నేనొక కుర్చీని చూస్తున్నాను" అని చెప్పవచ్చు. కాని ఆ వ్యక్తి గనుక ఎప్పుడూ కుర్చీని చూడనట్లయితే, "అది ఏమిటి" అని ఆ వ్యక్తి అడగవచ్చు. యేసు వాడిన రూపకాలంకారాలను క్రింద చూడండి. మన వాక్య భాగంలో "వెలుగు"ను ఒక రూపకాలంకారంగా ఆయన ఎలా వాడెనో అర్థం చేసుకోవడానికి ఇది సహాయ పడుతుంది.

*దేహమునకు దీపము కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండినయెడల నీ దేహమంతయు వెలుగుమయమైయుండును. నీ కన్ను చెడినదైతే నీ దేహమంతయు చీకటిమయమై యుండును; నీలోనున్న వెలుగు చీకటియై యుండినయెడల ఆ చీకటి యెంతో గొప్పది. మత్తయి 6:22,23.*

తనను గూర్చి మాట్లాడుతూ యేసు చెప్పాడు:

*ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతి వాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయ బడి యున్నవని ప్రత్యక్ష పరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును. యోహాను 3:19-21.*

భౌతికమైన వాటిని ప్రజలు ఎలా చూస్తారో అనే దానిని గూర్చిన సాంకేతిక సమాచారాన్ని బట్టి మరియు పైన చెప్పబడిన లేఖనాలను బట్టి మనమిలా ఊహించవచ్చు:- సత్యం అనేది మూలకం -- జనరేటర్. యేసు సత్యాన్ని బోధించి దాని ప్రకారం జీవించాడు; కాబట్టి ఆయన "వెలుగునిచ్చే బల్బు." ఆయన "జీవన తరంగాలను" పంపుతాడు. ఆరోగ్యకరమైన దృష్టితో సత్యాన్ని వెదికే ప్రజలు జీవిత సూత్రాలను తిరిగి ఉత్పత్తి చేయగలరు. అంటే యేసు వ్యక్తిత్వం నుండి మరియు గుణం నుండి మన మనసులలోనికి మరియు హృదయాలలోనికి నిత్య జీవం వస్తుంది (గలతీ. 4:19; హెబ్రీ. 10:16). వారు గ్రహించి విశ్వసించిన సత్యాన్ని బట్టి వారు వెలిగింపబడ్డారు (హెబ్రీ. 10:32; 3:14). క్రైస్తవులు ఇతరుల కోసం చేసే ఈ క్రియలను బట్టి దేవుడు ఇప్పుడు మహిమపరచబడగలడు ఎందుకంటే వారికి వారే "వెలిగే బల్బు" వలె పని చేస్తున్నారు. వారు "జీవపు తరంగాలను" బయటకు పంపుతారు. వారిలో జీవితాన్ని గూర్చిన సత్యాన్ని ఇతర ప్రజలు చూడగలుగుతారు -- జీవితం అంటే యేసు బోధించి జీవించిన జీవితం.

ఒక వెలిగే బల్బు గనుక దాచబడినట్లయితే అది ఉద్దేశించబడిన దాని కోసం అది పని చేయదు. సంఘ భవనాలలో దాచబడిన వెలుగులు చీకటిలో తప్పిపోయిన లోకానికి వెలుగు వలె ఏ మాత్రం పనిచేయవు. సువార్తలలో ఉన్న యేసుక్రీస్తును "ఆత్మవిషయమై దీనత్వము" గల వైఖరితో చూడని ప్రజలు సంపూర్ణమైన చీకటితో నింపబడతారు. వారి చీకటి ఎంత గొప్పది? సంతోషం లేని ఏడ్పులతో చీకటి నుండి జవాబు కేక వేస్తుంది. ఇదే జవాబు.

ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండటం అంటే దాని ఆచరణాత్మక అర్థం ఏమిటి? అంటే మనం అలా ఉండగలిగేటట్లు దాని అర్థాన్ని తెలుసుకోవాలి. ఈ రూపకాలంకారం కేవలం క్రైస్తవులకు మాత్రమే. పరిపక్వత చెందిన ఇతర ప్రజలందరూ ఇంకా చీకటి రాజ్యంలోనే ఉన్నారు (ఎఫెసీ. 2:1-3). ఒకప్పుడు మనమందరం అక్కడ ఉన్నాం; అయిననూ, మనం దేవుని రాజ్యం యొక్క వర్తమానాన్ని విన్నాం. సత్యమైన జీవంలో మనం విశ్వాసాన్ని వృద్ధి చేసుకున్నాం. మనం తిరిగి జన్మించాము. మనం "వెలుగు సంబంధులమును పగటి సంబంధులమునై యున్నాము" 1 థెస్స. 5:5. "అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గల వారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" 1 యోహాను 1:7. ప్రతిఫలంగా, మనం పరిశుద్ధాత్మ సన్నిధియను బహుమానాన్ని కలిగియున్నాం, "లేఖనము చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవజలనదులు పారును." యోహాను 7:38. క్రైస్తవులమైన మనం ఇతర ప్రజల కోసం ఉప్పుగాను వెలుగుగాను పని చేసినప్పుడు నమ్మకస్తులైన క్రైస్తవులమైన మన నుండి జీవజల నదులు ప్రవహిస్తాయి. సాధారణమైన లోకంలో ఉప్పు మరియు వెలుగు పనిచేస్తున్నట్లుగా మనం సేవ చేద్దాం.

"దైవిక స్వభావమును"ను అభివృద్ధి పరచుకోవటంలో ఉన్న ప్రక్రియను అపొస్తలుడైన పేతురు వివరించాడు. అతడు అన్నాడు, "ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవ జ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును" 2 పేతురు 1:8; మత్తయి 5:1-16లో ఉన్న యేసు బోధ కలిగిన ఉద్దేశాన్ని పేతురు చెప్పిన మాటలు విశాల పరస్తున్నాయి. ఆసక్తికరమైన మరియు ప్రయోజనకరమైన జీవితాలు అనేవి పేతురు వివరించిన "మాదిరికరమైన బలముగల గుణాన్ని" ఫలింపచేసేవై యున్నాయి (products). యేసు తెలియజేసిన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులతో ఉన్న క్రైస్తవులు -సంతోషకరమైన ప్రజలు, వారి సేవ అవసరమైన ప్రజల కొరకు వారు ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండటానికి అవకాశాన్ని కలిగియుంటారు.

బాప్తిస్మమిచ్చు యోహాను మరియు యేసుక్రీస్తు వీరిరువురి ప్రసంగంలో **నిత్యరక్షణకు ఫలం** అనేది పర్యాయ పదంగా మారింది.

*మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి -- అబ్రాహాము మాకు తండ్రి అని మీలో మీరనుకొన మొదలు పెట్టుకొనవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను. ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడునని చెప్పెను. లూకా 3:8, 9.*

*మంచి నేలనుండు (విత్తనమును పోలిన) వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించువారు. లూకా 8:15.*

*మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలిసికొందురు. మత్తయి 7:19, 20.*

యేసు బోధించిన వైఖరులను మనం అభివృద్ధి చేసుకున్నప్పుడు మాత్రమే క్రైస్తవుల చేత దేవుడు మహిమపరచబడతాడు. క్రైస్తవులుగా మనం ప్రజల్ని మన వైపుకు త్రిప్పుకోవాలని ప్రయత్నించటంలేదు; ప్రజల్ని దేవుని వైపుకు త్రిప్పాలని ప్రయత్నిస్తు న్నామనే సంగతి గమనించబడాలి. యేసు వివరించిన వ్యక్తిత్వంతో దీనిని మనం చేయగలం. ఎవరికైనా సరే మనం ఇవ్వగలిగే బాగా స్థిరమైన నిరీక్షణ ఏమిటంటే నిత్యత్వంలో దేవుని కుమారునిగా మహిమపరచబడు నిరీక్షయై వుంది. మనం దేవుడ్ని ఒక వ్యక్తి వలె తప్పక బయలుపరచాలి. లోకం ఆయన్ని ప్రేమించే పరలోక తండ్రిగా తప్పక చూడాలి. యేసు చెప్పాడు, "మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోక మందున్న మీ తండ్రిని మహిమ పరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపని య్యుడి" మత్తయి 5:16. దయచేసి ఒకటో భాగంలో ఒకటో పాఠాన్ని మరలా చూడండి.

ఉపోద్ఘాతంలో పేర్కొనబడిన మొదటి మూడు "ఆలోచనా సరళుల" గుండా మనం వచ్చాము. దయచేసి ఈ విషయాలను తిరిగి చూడండి మరియు నాలుగవ విషయాన్ని అభ్యసించండి. ఇది ఒకటవ భాగం ఒకటవ పాఠంలో పూర్తిగా వివరించ బడింది. మన స్వభావసిద్ధమైన అవసరతల కొరకైన సంతృప్తి మన ఉద్రేక వైఖరుల అభివృద్ధికి ఎలా సంబంధించిందిగా ఉందో తెలుసుకోవడానికి దయచేసి చెప్పబడిన వాటిని తిరిగి మరలా ఒకసారి చదవండి.

తల్లిదండ్రుల ప్రేమ (అగాపే) లోను మరియు సాధకము చేసే విశ్వాసంలోను ఆధారం గల ఎనిమిది ఉద్రేక వైఖరులను యేసు మనకు బోధించాడు. ఇవి వ్యక్తిత్వానికి సంబంధించిన జీవ నియమాలై వున్నాయి. మనం ఈ వైఖరులతో జన్మించి యుండలేదు; అయినా సరే, మన ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చింది మరియు ఆయన పోలికలో అది రూపించబడింది (హెబ్రీ. 12:9; యాకోబు 3:9). యేసు "ఆయన తత్వమ యొక్క మూర్తిమంతమునైయున్నాడు" హెబ్రీ. 1:3. యేసు బోధించిన ఉద్రేక వైఖరులను మనం తప్పక నేర్చుకోవాలి. మన ఆత్మ (స్వభావము) ఆయనను పోలియుండగా ఈ వైఖరులను నేర్చుకోవటం సులభమైయున్నది. ప్రజలందరూ

సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. సంతోషం లేని స్థితికి నడిపించే మార్గాలు చాలా ఉన్నాయి. అయితే సంతోషంగా ఉండటానికి మార్గం కేవలం యేసు మార్గం మాత్రమే (మత్తయి 7:13,14). ఆయన బోధించిన ఆరోగ్యకరమైన వైఖరులను మనం కలిగియున్నాం గనుక సంతోషం మరియు ఇతర ఆశీర్వాదాలు మనకు వస్తాయి.

వైఖరిని నేర్చుకునే ప్రక్రియ మొదటిగా వస్తుంది. మనం నేర్చుకోవడానికి యేసు మనకు ఎనిమిది ఆరోగ్యకరమైన వైఖరులను ఇచ్చాడు. మనం ఈ వైఖరులను మన వ్యక్తిత్వాలలోనికి అమర్చుకోవాల్సిన అవసరత ఉందనే వాస్తవంలో వాటిని నేర్చుకోవడమనేది కష్టమైన భాగం. అలాగే మన స్వాభావిక అవసరతల సంతృప్తి కోసం మనం ప్రయత్నిస్తున్న సమయంలోనే ఈ వైఖరులను కలిగియుండి కొనసాగాల్సిన అవసరత ఉందనే వాస్తవంలో వాటిని నేర్చుకోవడం కష్టమైన భాగం. ఇతర ప్రజలతో మనకున్న సంబంధాల నుండి మన అవసరతలను సంతృప్తిపరచుకోవడానికి మనం ప్రయత్నిస్తుండగా కొన్ని సార్లు మనం యేసు జ్ఞానాన్ని ప్రశ్నించవచ్చు. ఈ సంబంధాలు చాలా వరకు లోకంలో ఉన్న ప్రజలతోనే ఉంటాయి. మన అక్కరలు మరియు మనం వ్యవహరించటానికి యేసు బోధించిన వైఖరుల మధ్య విరోధాలు రావచ్చు.

ఈ పాఠం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే క్రైస్తవులు ''క్రీస్తునందు'' ఉప్పుగాను మరియు వెలుగుగాను ఎలా ఉన్నారో తెలియజేయడమై వుంది, గనుక పరలోకమందున్న మన తండ్రికి మనం అనుదినం మహిమను చెల్లిద్దాం. పరిశుద్ధాత్మ మనతో ఉండి ఈ కార్యక్రమంలో నడిపించును. సంతోషంగా ఉండటానికి మన స్వాభావిక అవసరతల కొరకు మనం సంతృప్తిని కలిగియుండాల్సిన అవసరత ఉంది.

| | | |
|---|---|---|
| యేసు బోధించిన ఉద్రేక వైఖరులు. ఇవి జీవ నియమములైయున్నాయి. అవి తప్పక నేర్చుకోబడాలి. | ప్రజలు వారి పరిసరము నుండి సంతృప్తిని వెదుకుటకు పురికొల్పు స్వాభావిక అవసరతలు. | గెలుపుల చేత భద్రపరచబడిన సంతోషం మరియు ఇతర ఆశీర్వాదాలు మొదటి రెండు వరుసలలో ఉన్నవి. గుణమునకు పునాది |

| | | |
|---|---|---|
| ఆత్మవిషయమై దీనులైన వారు ధన్యులు. | **మానవుని ప్రాథమిక అవసరతలు:** మన ఆహారం మరియు వస్త్రముల కొరకైన అవసరతలను గూర్చి దేవునికి తెలుసని యేసు మనకు అభయమిచ్చాడు మత్తయి 6:25. | పరలోకరాజ్యము. |
| దుఃఖపడువారు ధన్యులు. | భద్రత గల మానసిక వాతావరణం కోసం నియమములు స్థాపించబడ్డాయి. మత్తయి 6:21-26. | ఓదార్చబడుదురు. |
| సాత్వికులు ధన్యులు. | మన సామాజిక అవసరతల కొరకైన సంతృప్తిని పొందడానికి యేసు మనకు ప్రాముఖ్యమైన నియమం ఇచ్చాడు. మత్తయి 7:12. | భూలోకమును స్వతంత్రించుకొందురు. |
| నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు. | మన లైంగిక అవసరతల సంతృప్తి కొరకు దేవుడు వివాహాన్ని స్థాపించియున్నాడు. మత్తయి 5:27-32. | తృప్తిపరచబడుదురు. |
| కనికరము గల వారు ధన్యులు. | నిత్యత్వమైన ఆత్మ జీవితానికి అవసరం. మత్తయి 6:25. (మరణమందు మన శరీరాన్ని వదిలిపెట్టు మనలోని భాగం -ఆత్మ). మహిమ, ఘనత మరియు అక్షయత కొరకైన మన అవసరతల నిమిత్తం మన మనస్సు, హృదయం మరియు మనస్సాక్షి సంతృప్తిని వెదుకుతాయి. రోమా 2:7. | కనికరము పొందుదురు. |
| హృదయశుద్ధిగల వారు ధన్యులు. | | దేవుని చూచెదరు. |
| సమాధానము పరచువారు ధన్యులు | | దేవుని కుమారులనబడుదురు. |
| నీతినిమిత్తము హింసింపబడు వారు ధన్యులు. | | పరలోక రాజ్యమువారిది. |

ప్రజలందరూ తల్లిదండ్రులపై పూర్తిగా ఆధారపడినవారై ఈ లోకంలోనికి వచ్చారు. తల్లిదండ్రులు వారి పిల్లల లైంగిక అక్కరలను తప్పించి ఇతర అవసరతలను తీర్చటానికి సాధారణంగా వారు కష్టపడి పనిచేస్తారు. అయిననూ, యౌవనస్థులు సాధించటానికి ఒక బలమైన అవసరతను కలిగియున్నారు, గనుక వారు తల్లిదండ్రుల నుండి **స్వాతంత్ర్యమును** కోరుకుంటారు. వారి స్వాతంత్ర్యపు దశలో ప్రజలు తీర్చబడని అవసరతలను ఇంకనూ కలిగియున్నారు. వారు జీవితం యొక్క **అన్యోన్యాశ్రయమైన** దశకు వెళ్ళాలని కోరతారు. మన ఇతర అవసరతల వలెనె వివాహంలో మన లైంగిక అవసరత కొరకైన సంతృప్తి అనేది పొందబడు స్థలమిదే (1 కొరింథీ. 7:1-5). ప్రతి భర్తగాని భార్యగాని ఇతర లైంగిక అవసరతలను తీర్చడానికి చూడరు, వారి స్వంత

అవసరతలను తీర్చుకొనుటకు చూస్తారు. తమ కొరకును మరియు వారి లైంగిక అవసరతల ఫలమైన వారి పిల్లల కొరకును భద్రతాకరమైన ఇంటిని తయారు చేసుకోవడానికి వారు గట్టిగా ప్రయత్నిస్తారు. వారు సాధించటానికి ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటారు మరియు వారు అలా చేసినప్పుడు ఘనత కలుగుతుంది.

కాని ఎందుకని సంతోషం లేని కుటుంబాలు ఇంకా అనేకమైనవి మనకున్నాయి? దయచేసి పట్టికను చూడండి. జవాబు పట్టిక మొదటి వరుసలో కనుగొనబడింది. రెండో వరుసలో ఉన్న మన స్వాభావిక అక్కరల సంతృప్తిని తీర్చుకునే సమయంలోనే ఈ వైఖరులను మనం తప్పక కొనసాగించాలి. అలాగే విజయవంతంగా ఉండటానికి మూడో వరుసలో ఉన్న ఆశీర్వాదాలు కూడా మనకవసరం ఎందుకంటే అవి మన బలమైన గుణం కోసం పునాది వంటివి. మూడు వరుసల పటిష్టత అనేది ముఖ్యమైన తలంపు.

పటిష్టత అనే దానికి స్పష్టమైన గురి అవసరం. మనం ఈ శరీరంలో ఉండగా క్రైస్తవులమైన మన ప్రస్తుత గురి ఏమిటంటే యేసుక్రీస్తు అధికారం క్రింద మరియు పరిశుద్ధాత్మ నడిపింపుతో దేవుని కొరకు "ఉప్పు మరియు వెలుగు" వలె ఉండాలి (2 కొరింథీ. 13:14). దేవుణ్ని సేవించటానికి మనం లోకంలోకి వెళ్లుచుండగా మరియు మన అవసరతల సంతృప్తిని వెదుకుచుండగా ఈ గురి మన యొక్క అన్ని ప్రాధాన్యతలను ఒక చోట చేరుస్తుంది. అయిననూ, లోకం మనం పడే కష్టాలను అభినందించకపోవచ్చు మరియు మన అవసరతలను తీర్చుకునే మన చర్యలలో వారు మనకు సహాయం చేయకపోవచ్చు. ఆ తర్వాత మరొక విషయం ఉంది అది అనేక మంది ప్రజల భద్రతా కార్యక్రమానికి ఒక బెదిరింపు వంటిది. అయ్యో, ఒక వేళ యేసు త్వరగా రాకపోతే మనం తప్పక చనిపోవాలి. నమ్మకస్థులైన క్రైస్తవులకు అది భద్రతాపరమైన సమస్య కాదు ఎందుకంటే మన ఆత్మలు క్రొత్త శరీరంలో పునరుత్థానాన్ని పొందుతామని యేసు మనకు అభయమిచ్చాడు (యోహాను 11:25; 1 కొరింథీ. 15:42-44).

క్రైస్తవులుగా మనం "ఉప్పుగాను మరియు వెలుగుగాను" పనిచేస్తుండగా మనం నిందను మరియు హింసను ఎదుర్కొంటాము. ఈ విధమైన పరిస్థితి అనేది దేవుని రాజ్యంలో ఆయన బిడ్డలుగా ఉండే మన నిత్యమైన గురి కోసం దేవుని క్రమశిక్షణయై వుంది. దేవుని రాజ్యంలో కుమారులుగా ఉండి ఆనందించే వాటిని క్రైస్తవులు ఇప్పటికే ఆనందిస్తున్నారు, అది ఎలాగో తెలుసుకోవడానికి మూడో వరుసలో ఉన్న వాటిని చూడండి. దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోవాలనే మన నిత్యమైన నిరీక్షణ అనేది మన భౌతిక మరణం వరకు మరియు మన భౌతిక మరణం గుండా ఒక పటిష్టమైన శక్తి వలె ఉంటుంది. మనం చనిపోయే తీరు అనేది గుణాన్ని నిర్మించుకోవటానికి మనం చివరిగా నేర్చుకునే అనుభవం కావచ్చు.

మానవాళికున్న గొప్ప అవసరత ఏమిటంటే నిత్యమైన మహిమ. చాలామంది దీనిని భౌతిక పదార్థాల నుండి మరియు ప్రజల నుండి పొందడానికి ప్రయత్నిస్తారు; అయిననూ, ఈ గొప్ప అక్కరను తీర్చుకోవటానికి అది ఏ మాత్రమును చాలదు (యోహాను 5:44). ప్రస్తుతం, క్రైస్తవులు నిరీక్షణయందు సంతృప్తిని కలిగియున్నారు (రోమా 8:18-25). పైన చూపబడిన పటం భూమి మీదనే సంతోషానికి మరియు నిత్యమైన మహిమకు పోవు ఇరుకైన దారిని చిత్రిస్తుంది (మత్తయి 7:13,14). మన స్వాభావిక అక్కరల కొరకైన సంతృప్తి కోసం మనం రూపొందించిన కార్యక్రమాలతో యేసు బోధించిన ధన్యతలు ఎంతవరకు అనుగుణమైనవిగా ఉన్నాయో గ్రహించటానికి ధన్యతలపై ఉన్న ఒక్కొక్క పాఠాన్ని మీరు తిరిగి చూడవచ్చు.

ఊయల నుండి సమాధి వరకు మన అవసరతల సంతృప్తి కోసం మనం మార్గాలను యుక్తితో తయారు చేసుకుని కార్యక్రమాలను రూపొందిస్తాం. ఇవి మనం నేర్చుకునే పెద్ద అనుభవాలు. మనం గనుక వైఫల్యాల కన్నా ఎక్కువ విజయాలను కలిగియుంటే మానవుడు మరియు దేవుడు కొరకైన మన ప్రేమను మనం బలపరచుకుంటాం. ఇప్పటికిప్పుడే వారియందు మనం కలిగియున్న విశ్వాసం మన కొరకు పని చేస్తుంది. అయినా, మన అవసరతల కొరకైన సంతృప్తిని మనం ఆనందించకపోతే, మనం మానసికంగా అనారోగ్య ఉద్రేకములైయున్న భయాన్ని మరియు కోపాన్ని మన వ్యక్తిత్వాలలో భాగంగా చేసుకుంటాము. మనం యేసు బోధలను తప్పక విచారించాల్సిన అవసరత ఉంది.

క్రైస్తవులు భూమికి ఉప్పైయున్నారు మరియు లోకానికి వెలుగైయున్నారు. మరి ఏ ఇతర మూలకాలు లేవు. క్రైస్తవులందరు మన ప్రభువును ఈ రీతిగా కొంత స్థాయిలో సేవించాలని ఆశించబడుచున్నారు. మన అంతిమ తీర్పు కొరకు యేసు ఉపయోగించే కొలమానం ఒక "తలాంతు" దగ్గర ప్రారంభం అవుతుంది మరియు అది పది వరకు వెళ్తుంది (మత్తయి 25:14-30). మన స్వంత సామర్థ్యాలకు సంబంధించి మరియు ఉపయోగించటానికి దేవుడిచ్చిన సామర్థ్యాలకు సంబంధించి ఆ పటంలో మనమెక్కడ ఉన్నామో అనే దానిని మనం నిశ్చయించుకోవాలి. అలాగే, దేవుడు మనల్ని ఉండమని కోరుతున్న చోట మనముండుటకు నిశ్చయించుకోవాలి. ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండే మన ఫలం పైన ప్రయోజనం పైన మనం పొందే తీర్పు ఆధారపడి ఉంటుంది. పటం సున్నాతో ప్రారంభించబడలేదని దయచేసి గమనించండి.

## చర్చ కోసం ప్రశ్నలు

1. రూపకాలంకారము అంటే ఏమిటి?
2. ఉప్పు యొక్క ప్రత్యేకమైన గుణాలు ఏమిటి? ఉప్పు రూపకాలంకారంగా ఎలా పనిచేస్తుంది?
3. ఈ పాఠాల ఉపోద్ఘాతంలో "ఆలోచనా ప్రక్రియల" క్రమం అనేది ఈ అభ్యాసానికి తగినదిగా ఎలా ఉంది?

4. మానవ దృష్టికి వెలుగు ఎలా సంబంధించినదైయుంది? వెలుగు ఒక రూపకాలంకారంగా ఎలా పని చేస్తుంది?
5. ఒక క్రైస్తవునిలో ఉప్పు కనుపరిచే విషయంలోను, వెలుగు కనుపరిచే విషయంలోను ఉన్న తేడా ఏమిటి?
6. "ఉప్పు మరియు వెలుగు"గా ఉండే ఫలితానికి సమానంగా పేతురు వాడిన రూపకాలంకారాలు కాని పదాలను పేర్కొనండి.
7. "ఫలము" అనేది "నిత్యమైన రక్షణ"కు పర్యాయ పదంగా బాప్తిస్మమిచ్చు యోహాను బోధలోను మరియు యేసుక్రీస్తు బోధలోను ఏ ఉద్దేశంతో వాడబడింది?
8. ఒక వ్యక్తి "ఉప్పు మరియు వెలుగు"గా ఉండటానికి అతడు ఎందుకు తప్పక క్రైస్తవుడై యుండాలి ?
9. పటిష్ఠత అంటే ఏమిటి? ఒక వ్యక్తి యొక్క సామర్థ్యాల పటిష్ఠత కోసం అవసరమైయున్నది ఏమిటి?
10. ఒక క్రైస్తవుని అవసరతలను/సంతృప్తి కార్యక్రమాన్ని మరియు వ్యక్తిత్వాన్ని పటిష్ఠ పరిచే గురి ఏమిటి?
11. ఒక క్రైస్తవుని సామర్థ్యాలన్నిటిని పటిష్ఠపరిచే నిత్యమైన గురి ఏమిటి?
12. మన వాక్య భాగంలో "ఉప్పు మరియు వెలుగు"నకు సంబంధించి మత్తయి 25:14-30 లో ఉన్న యేసు ఉపమానాన్ని వివరించండి.